తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## సమృద్ధిగా వర్షాలు కురవాలి

### -మహాపూర్ణాహుతితో ముగిసిన కారీరిష్టి,వరుణయాగం



తిరుమల,ఆగస్టు26 ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమలకొండపై ధర్మగిరి వేదపాఠశాల ప్రాంగణంలో ఐదురోజులు నిర్వహించిన కారీరిష్టి వరుణ జపం,పర్జన్యశాంతి హోమం శనివారం ఉదయం మహాపూర్ణాహుతితో ముగిశాయి. దేవుని దయతో మంచి వర్షాలు కురవాలని ప్రార్థించినట్లు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ,టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డితెలిపారు. వరుణదేవుని ఆశీస్సులు కోరుతూ ఈ యాగాలు జరిపించామన్నారు. అనంతరం వేదనండితులు వేదాశీర్వచనం చేశారు.

## తుడ చైర్మెన్‌గా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

తిరుపతిరూరల్, ఆగస్టు26 ప్రభాతవార్త:

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడ) చైర్మెన్‌గా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శనివారం బాధ్యతలు తీసుకున్నారు. తుడ చైర్మెన్‌గా బాధ్యతలు తీసుకున్న మోహిత్‌రెడ్డికి తుడ సెక్రటరి, తుడ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుడ చైర్మెన్ మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ తుడ ప్రతిష్టను ఇమడింప చేసేలా పని చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో తుడ చైర్మెన్‌గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



బాధ్యతలు తీసుకున్న మోహిత్‌రెడ్డి

## సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా మంత్రులు, కలెక్టర్



నగరి, ఆగస్టు 26 ప్రభాతవార్త:

ఈ నెల 28న జగనన్న విద్యా దీవెన పథకాన్ని నగరి నుంచి సీఎం జగన్మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను శనివారం డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రి రోజా, జడ్పీ చైర్మన్‌గోవిందప్ప శ్రీనివాసులు, ముఖ్యమంత్రి పర్యటనల సలహాదారు, ఎమ్మెల్సీ తలసీల రఘురాం, జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ వై.రిషాంత్‌రెడ్డి పరిశీలించారు. ప్రస్తుతం వరకు పూర్తయిన పనులు, ఇంకా పూర్తి చేయవలసిన పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నగరి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు సమర్థవంతంగా చేస్తున్నారన్నారు. హెలిప్యాడ్, బహిరంగ సభ వద్ద ఏర్పాట్లు శరవేగంగా జరుగుతోందన్నారు. ఎక్కడా ఎలాంటి లోటు రాకుండా పకడ్బందీగా సభ నిర్వహించాలన్న అంశంపై సమీక్షించారు. వీరితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, సత్యవేడు శాసనసభ్యులు ఆదిమూలం, డీఆర్‌వో రాజశేఖర్, జడ్పీసీఈవో ప్రభాకర్‌రెడ్డి, నగరి ఆర్డీవో సృజన తదితరులు పాల్గొన్నారు.

**న ప్రణాళికాబద్ధంగా సీఎం పర్యటన**

నగరిపట్టణంలో సీఎం పర్యటన వివరాలపై కలెక్టర్ షన్మోహన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగనన్న విద్యాదీవెన ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసికం కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 28న ఉదయం 10.15 గంటలకు నగరిలో కీళపట్టు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని తెలిపారు. అనంతరం హెలిప్యాడ్ నుంచి రోడ్లు మార్గాన సభా వేదికకుచేరుకుని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించి లబ్ధిదారులనుద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అనంతరం కంప్యూటర్ బటన్ నొక్కి జగనన్న విద్యాదీవెన లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తారన్నారు. మధ్యాహ్నం 1.25 గంటలకు నగరి డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారన్నారు.

## ప్రధాని అభినందనలతో ఇస్రోలో హుషార్



మహిళా శాస్త్రవేత్తలను అభినందించిన మోడీ, ఇస్రో చైర్మన్, ఇతర శాస్త్రవేత్తలతో ప్రధాని గ్రూప్ ఫోటో

శ్రీహరికోట(తడ), ఆగస్టు 26, ప్రభాతవార్త

చంద్రయాన్ 3 ప్రయోగం విజయంతో ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. షార్ ఉద్యోగులకు కూడా గౌరవం పెరిగింది. ఈ సంతోషం ఇలా వుంటే శనివారం ప్రధాని నరేంద్ర మోడీ ఇస్రో శాస్త్రవేత్తలను బెంగళూరులో నేరుగా అభినందించారు. ఇస్రో చైర్మన్ సోమనాథ్, షార్ డైరెక్టర్ రాజరాజన్ ఇతర ముఖ్య శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. వీరిలో మహిళలు, యువకులు కూడా వున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రుని దక్షిణ ధృవం మీద మన విక్రమ్ విజయవంతంగా దిగిందని ప్రజ్ఞాన్ రోవర్ శంఖ నాదం పూరించిందని పేర్కొన్నారు. దక్షిణ ధృవం పై పరిశోధనలు చేసే చంద్రయాన్ 3 నిర్మాణం, రాకెట్ ప్రయోగం, ఉపగ్రహ నియంత్రణ అన్నీ దేశంలోని దక్షిణ ప్రాంతం నుండి విజయవంతంగా జరిగాయని చెప్పారు. దేశ ప్రయోజనాలు, అభివృద్ధి కోసం మరిన్ని ఉపగ్రహాలు ప్రయోగించాలని మోడీ అన్నారు.

**అప్పుడు ఓదార్పు ఇప్పుడు అభినందన**

సరిగ్గా నాలుగేళ్ల క్రితం చంద్రయాన్ 2 ప్రయోగం చివరి దశలో వైఫల్యం చెందినప్పుడు ప్రధాని మోడీ అప్పటి ఇస్రో చైర్మన్ శివన్‌ను హత్తుకుని ఓదార్చారు. ఇప్పుడు చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో అదే చోట ప్రస్తుత చైర్మన్ సోమనాథ్‌ని ఆలింగనం చేసుకున్నారు. శాస్త్ర వేత్తలను దర్శించుకోవడం తన జన్మ ధన్యం అయిందని భావోద్వేగానికి గురయ్యారు.

**షార్ నుంచి మరిన్ని ప్రయోగాలు**

శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుండీ ప్రయోగించే కీలకమైన ప్రయోగాల గురించి ప్రధాని తెలిపారు. ఇప్పటికే మంగళ్‌యాన్, చంద్రయాన్‌లు విజయవంతం అయ్యాయని ఆదిత్య, గగన యాన్‌లు ముందున్నాయన్నారు. ప్రధాని ఎంతో సమయాన్ని కేటాయించి తమను అభినందన జల్లులతో ముంచెత్తడం ఇస్రో ముఖ్యంగా షార్ శాస్త్రవేత్తలు, అధికారులు, ఉద్యోగులు పుల్కి తబ్బిబ్బవుతున్నారు.

## రౌడీయిజం, గుండాయిజంకు పాల్పడితే పిడి యాక్ట్

### అనంతపురం రేంజ్ డిఐజీ ఆర్‌ఎస్. అమ్మిరెడ్డి , జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి



తిరుపతి క్రైం, ఆగస్టు 26, ప్రభాతవార్త

చట్టవ్యతిరేఖ కార్యకలాపాలైన రౌడీయిజం, గుండాయిజంలపై ప్రత్యేక నిఘా పెట్టండని, సస్పెక్ట్ షీటర్లు ఎవరైనా రౌడీయిజం, గుండాయిజంకు పాల్పడితే పిడి యాక్ట్ ప్రయోగం చేస్తామని అనంతపురం రేంజ్ డిఐజీ ఆర్‌ఎస్. అమ్మిరెడ్డి , జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం సిఐ, ఉన్నత స్థాయి పోలీసు అధికారులతో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సావేరి సమావేశ మందిరంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలతో పాటు, అసాంఘిక శక్తుల విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఈ నేరాల్లో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఫోక్సో, తదితర కేసుల్లో ఆలసత్వం ఉండరాదన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఏ కేటగిరి రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లు దేహ సంబంధిత నేరాలుచేయకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా వారిపై ఉన్న కేసులను త్వరగా దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు ఫైల్‌చేయాలన్నారు. కోర్టు విచారణ సజావుగా జరిపించి నేర నిరూపణ చేస్తే తప్పకుండా జైలు శిక్ష అమలు అయ్యే అవకాశం ఉంటుందని, పర్యవసానంగా సదరు రౌడీ షీటర్ల, ట్రబుల్ మాంగర్ల అనుచరులు కూడా అభద్రతాభావానికి గురై ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఉంటారన్నారు. రౌడీ షీటర్లు బెయిల్ మీద జైలు నుండి బయటకు వచ్చి ఏదైనా కొత్త నేరాలలో సంబంధం ఉంటే, వెంటనే సమాజ శ్రేయస్సు కోసం శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్నాడని ప్రతికూల నోటీసును సదరు రౌడీషీటర్లకు కోర్టు ద్వారా పంపి బెయిల్‌ను రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుగా, పరిగణించి సదరు రౌడీషీటర్ల కేసులను త్వరితగితన దర్యాప్తు చేసే, కోర్టు విచారణ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుని శిక్షపడేటట్లు కృషి చేయడం వలన అనుచరులు, మిగతా రౌడీ షీటర్లు కూడా సన్మార్గం వైపు పయనించి ప్రశాంత జీవితానికి అలవాటు పడడం ద్వారా, నేరాల శాతం గణనీయమంగా తగ్గించవచ్చునన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలువెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, రాజేంద్ర సెబ్, విమల కుమారి నేర విభాగం, మునిరామయ్య తిరుమల, ఎస్పిడిఎస్పి గిరిధర్, జిల్లాలోని డిఎస్పిలు, సిఐలు పాల్గొన్నారు.

## సిఎం జగన్మోహన్ చేతులు మీదుగా సెప్టెంబర్ 18న శ్రీనివాస సేతు ప్రారంభం





తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 26, ప్రభాతవార్త

తిరుపతి నగరంలో చేపడుతున్న శ్రీనివాస సేతు అన్ని పనులను పూర్తి చేసుకుని సెప్టెంబర్ 18న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు టిటిడి చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో రైల్వే ఓబర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా మిగిలిన మూడు గెడ్డెర్లను అమర్చే ప్రక్రియకు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత శనివారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. టిటిడి చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ష్టాత్మకంగా తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాస సేతు పనుల్లో భాగంగా మూడు దశల్లో పూర్తి చేసిన శ్రీనివాసేతును ప్రజలకి ఇప్పటికే అందు బాటులోకి తీసుకురావడం జరిగిందని, తుది దశ పనులను మరో ఇరవై రోజుల్లో పూర్తి చేసి, మొత్తం శ్రీనివాస సేతును ప్రజలకు అందిస్తామని స్పష్టం చేసారు. అనంతరం మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ చివరగా మూడు సెగ్మెంట్లు అమర్చితే పనులు పూర్తి అవుతాయని ఆ పనులకు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. శ్రీనివాస సేతు చివరి దశ పనులు పూర్తి చేయడంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గుతుందన్నారు. ప్రజలకు, స్వామి దర్శనానికి విచ్చేసే యాత్రికులు ప్రయాణించేందుకు శ్రీనివాససేతు ఎంతో సౌకర్యవంతంగా మారుతుందని మేయర్ డా. శిరీష, కమిషనర్ హరిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, టిటిడి ఎస్ఈ నాగేశ్వర రావు, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, ట్రాఫిక్ డిఎస్పి నరసప్ప పాల్గొన్నారు.

## పొలాల్లోకి దూసుకెళ్ళిన ట్రాక్టర్

### -వ్యక్తి మృతి



తొట్టంబేడు, ఆగస్టు 26 ప్రభాతవార్త

మండలంలోని పూడి ఎస్‌సి కాలనీలో నివాసం ఉంటున్న ఓవ్యక్తి పంటపొలాల్లోకి ట్రాక్టర్ దూసుకుపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పూడి ఎస్‌సి కాలనీకి చెందిన నల్లయ్య కుమారుడు పెద్ద పెంచలయ్య(62) కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. గ్రామానికి చెందిన ఓరైతు తన ట్రాక్టర్‌తో తన పొలంలో దుక్కులు దున్నిన అనంతరం పెద్ద పెంచలయ్యకు ట్రాక్టర్‌ను తన ఇంటికి తెచ్చిపెట్టమని చెప్పడంతో పెంచయ్య ట్రాక్టర్‌ను తీసుకుని వెళ్తుండగా మలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి పంటపొలాల్లోకి వెళ్ళడంతో ట్రాక్టర్ నడపుతున్న పెంచలయ్య చక్రాలకిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాఘవేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పెంచలయ్యకు డ్రైవింగ్ సరిగ్గా రాదని అందుకే మలుపు వద్ద సరిగా నడపలేక పంటపొలాల్లోకి దూసుకెళ్ళి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. ఈవిషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు. మృతునికి భార్య ఉందన్నారు.

## పదవులతో నగర కమిటీ కాలయాపన!

### -తెలుగుతమ్ముళ్ళ పనితీరుపై కార్యకర్తల అసహనం



ప్రభాతవార్త-తిరుపతి:

"ఏరు దాటేవరకు ఏటిమల్లన్న ఏరు దాటాక బోడిమల్లన్న"అనే రీతిలో తిరుపతి నియోజకవర్గంలో నాయకుల పనితీరు తయారైందని తెలుగుతమ్ముళ్ళు, కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతిలో పార్టీని బలోపేతం చేసి, పటిష్టంగా ఓటుబ్యాంకును కాపాడుకోవాల్సిన నేతలు వర్గాలుగా విడిపోయి ఎవరికివారే అన్నచందంగా తయారయ్యారని కార్యకర్తలు ఆవేదన వెలిబుస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి నియోజకవర్గంలో తెలుగుదేశం నగరకమిటీ కీలక పాత్ర పోషించాల్సి ఉంది. నగరంలో 50 డివిజన్లు ఉన్నాయి. దాదాపు 2.50లక్షలమంది వరకు ఓటర్లు ఉన్నారు. కొత్తగా ఓటర్లుచేర్పించే విషయంలో నగర కమిటీ కనీసం చొరవ తీసుకోవడం లేదని పార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి. నగరకమిటీలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కమిటీలోని ఇతర సభ్యులు నామమాత్రంగా మిగిలిపోయారని చెబుతున్నారు. తిరుపతిలో తెలుగుదేశంపార్టీకి ఓటుబ్యాంకు ఉంది. ప్రజల్లో కొంత అభిమానం ఉంది. ఈ నేపథ్యంలో పార్టీకి పటిష్టమైన నాయకత్వం కొరత ప్రస్ఫుటమవుతోందని కార్యకర్తలే వాపోతున్నారు. పదవుల కోసం ప్రాకులాడుతున్న నాయకులు పార్టీ కోసం పనిచేయడంలేదనేది బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇన్‌ఛార్జి సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్ తమతమ వర్గాలను పదవులతో ప్రోత్సహిస్తున్నారే తప్ప పార్టీకోసం పనిచేసే వారిని గుర్తించడంలేదనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తిరుపతిలో టిక్కెట్ కోసం పలువురు నేతలు తమతమ స్థాయిలో పోటీపడుతున్నాపార్టీని బలోపేతం చేసేదిశగా పనిచేస్తున్న వారే లేదనే ఆగ్రహం వెలిబుస్తున్నారు. పార్టీని భుజాన ఎత్తుకుని కష్టకాలంలో పార్టీకోసం పనిచేసిన ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలను పట్టించుకునే నాయకుడు లేడనేది మథనపడుతున్నారు. నగరకమిటీ ఎవరు, ఏమి చేస్తున్నారనే ఉనికి కూడా లేకపోయిందని కార్యకర్తలు బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలు కంటితుడుపుగా చేసి చేతులు దులుపుకుంటున్నారేగానీ ప్రజల సమస్యలపై పోరాటం చేయడం మరచిపోయారని అంటున్నారు. కొత్త ఓటర్లు నమోదు, పాత ఓట్లు తొలగింపు పై క్షేత్రస్థాయిలో 50 డివిజన్లలో నగరకమిటీ కనీసం స్పందించలేదనేది ఆరోపణలు. ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో నేతలు ఢీలా పడి పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారనే ఆవేదన కార్యకర్తలు వెలిబుస్తున్నారు. మరీ నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్రస్థాయి పదవుల్లో ఉన్న నేతలు తిరుపతిపై ప్రత్యేక దృష్టిసారించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

## వైభవంగా మహా రథోత్సవం



పుత్తూరురూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి, అమ్మవారు, మహా రథోత్సవంపై ఊరేగుతు భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతగా కైసలాపురం గ్రామానికి చెందిన మహారథం పునర్మాణ దాత వసంత తరుణ్‌కుమార్ పుత్తూరు, పరిసర ప్రాంత కమ్మవారి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం గరుడ సేవ ఉత్సవం, శ్రీకృష్ణరాయబారం కార్యక్రమం పళ్లిపట్టు ఏళుమలై మొదలియార్ కుమారులు మురుగేశం మొదలియార్, శంకర్ మొదలియార్(పుత్తూరు) ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీకృష్ణ రథోత్సవం కార్యక్రమం పుత్తూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.భాస్కర్ సన్నాఫ్ లేట్ బి.రత్నంనాయుడు(రత్నం వక్కపొడి) వ్యవహరించారు. అలాగే రామ్‌డోల్ డ్రమ్స్ వాయిద్యాల నడుమ ఘటోత్కచ వాహనం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతగా శ్రీమతి అండ్ శ్రీ ఆనంగి జయమ్మ కుమారులు ఆనంది రవిబాబు(సాయిరాం బిల్డర్స్ బెంగళూరు, ఆనంగి కృష్ణయ్య) మనమరాళ్లు ఆనంగి పల్లవి ఆనంగి ధనుశ్రీలు వ్యవహరించారు. వివిధ వేషధారణ భక్తులను ఆకట్టుకుంది. అలాగే ఆలయ ఆవరణలో భాగవతారని ఎం.సుమతి మహాభారతి హరికథ కార్యక్రమంకు పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తులు హరికథలు వినడానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి.మోహన్, పాలక మండల సభ్యుడు డి.ముకుంద ప్రకాష్, ఎం.సెల్వరాజ్ పిళ్లై, పి.మునిరాజ, కె.లక్ష్మి సుధ, కె.నిర్మల, మహాదేవి, ఆలయ పూజారి సి.మోహన్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ ద్రౌపదీసమేత శ్రీ ధర్మరాజుల స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల తిరుణాళ్ళ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పుత్తూరు పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు దుర్యోధనుడు వేషాలంకరణ ధరించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ పుత్తూరు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, రాష్ట్ర తెలుగు యువత మీడియా కో-ఆర్డినేటర్, డి.జి.ధనపాల్, నగరి బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు, రూపేంద్రలు వారిని శాలువలతో పూలమాలతో సన్మానించారు. న ఆదివారం ఆలయంలో ఉదయం 8 గంటలకు వాహనం 10 గంటలకు ఉత్సవం, సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం, రాత్రి సూర్యప్రభోత్సవ వామనంపై ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట



శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త

పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట లాడింది. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలుమోపటానికి వీలు లేని విధంగా కదలి వచ్చారు. శాంతి కోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయవెంకటేశ్వరుని తమ జోలికి రావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు వ్యక్తిగతంగా పర్యవేక్షించారు.గత వారం రోజులుగా ఆలయ ఇఓ ఆలయ పరిసరాలు, భక్తుల బాధలపై దృష్టి సారించారు. ఓ వైపు ఆలయం మరో వైపు కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కూర్చొని పరిపాలన పై సమీక్షిస్తున్నారు.దాంతో కొంత వరకు పరిపాలనలో జవాబుదారి తనం ఏర్పడుతుంది,

**శివనామస్మరణతో పునీతమైన దివ్యక్షేత్రం:-**

శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా. రాహుకేతుదోష నివారణ నాలుగువేలు జరిగాయి. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 71,శనీశ్వరాభిషేకాలు 66, ఏకాదశ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు 23 జరిగాయని ఇఓ సాగర్‌బాబు వివరించారు.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:**

కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి.

## గ్రామీణ రోడ్లకు మహర్ధశ
### - రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా



బంగారుపాళ్యం, ఆగస్టు 25 ప్రభాతవార్త:
జగనన్న పరిపాలనలో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు మహర్ధశ వచ్చిందని రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా పేర్కొన్నారు. బంగారుపాళ్యం గ్రామ పంచాయతీ దళితవాడలో శనివారం సిసి రోడ్డు పనులకు రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్దే ధ్యేయంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. మహాత్మాగాంధీ ఆశయం మేరకు గ్రామ పరిపాలన అందించడానికి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. బంగారుపాళ్యం గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవం అయినందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ నిధుల ద్వారా దళితవాడ నందు రూ.8 లక్షలతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కామరాజు, ఎంపిటీసీ ఉషా వరదయ్య, స్థానిక నాయకులు సుబ్రమణ్యం, మాణిక్యం, వాసు, దేవా, ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం నర్సింగ్ కాలేజ్‌లో ఘనంగా ఓనం సంబరాలు



కుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త
కుప్పం నర్సింగ్ కాలేజ్‌లో శనివారం కేరళలో ప్రముఖమైన ఓనం పండగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్ మాట్లాడుతూ కేరళ రాష్ట్ర విద్యార్థినులు తమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఓనం పండగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ వేషధారణతో అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోసెఫ్ విమల, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీ ఉలవలు పంపిణీ

శాంతిపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త



ఖరీఫ్ సీజనులో ప్రభుత్వం రైతులకు రాయితీతో అందిస్తున్న ఉలవల పంపిణీని అబకలదొడ్డి ఆర్‌బికెలో ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, జడ్పీటిసి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేరుసెనగ సాగు చేయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ దండపాణి, వైస్‌ఎంపిపి పట్టాభి, సర్పంచ్ చిన్నప్ప, కోఆప్షన్ నిసార్, ఎఎంసి ఛైర మ్న్ రమేష్, ఎఒ అప్పోజి, జయప్రకాష్ పాల్గొన్నారు.

## రేపు స్పందన రద్దు

చిత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త:
సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం నగరిలో జనన్న విద్యాదీవెన రాష్ట్ర స్థాయి కార్యక్రమంను ప్రారంభించనుండటంతో జిల్లా కేంద్రం చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంను ఈ వారం రద్దు చేసినట్లు కలెక్టర్ సగిలి షన్మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులందరు సిఎం పర్యటనలో వుండాల్సి వుండటంతో వ్యయ ప్రయాసలతో సుదూర ప్రాంతాల నుండి సమస్యలపై అర్జీలు తీసుకొని ఎవరు రావద్దని కలెక్టర్ సగిలి షన్మోహన్ ఓ ప్రకటనలో ప్రజలను కోరారు.

## సిఎం జగన్ చేసిన మేలు ప్రజలకు వివరిద్దాం
### - మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్



కుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త
సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకాలతో ప్రజలకు చేసిన మేలును వివరిద్దామని మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. శనివారం మండల కార్యాలయంలో గడపగడపకు కార్యక్రమంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ ఈనెల 30వతేదినుంచి సెప్టెంబర్ 11వరకు మున్సిపాలిటీ పరిధిలోని 25వార్డుల్లో గడపగడపకు కార్యక్రమం చేపడ్తారన్నారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలకు కలిగిన లబ్ది వివరించడంతో పాటు ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారంకు కృషి చేయడం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, ఎన్నికల పరిశీలకుడు నరేష్‌కుమార్‌రెడ్డి, నేతలు ఆర్.రంగయ్య, పిసి మనోహర్, టికె ప్రభాకర్, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పత్రాల మునిరత్నం, సలహాదారు ఆర్. శ్రీనివాసులు, శివశంకర్, ఆంజనేయగుడి ఛైర్మన్ కుమరేష్, కౌన్సిలర్లు గణపతి, రాజ్‌కుమార్, విజయ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌కు కుట్టుమిషన్ అందజేత

శాంతిపురం, ఆగస్టు 26 ప్రభాతవార్త
కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఛైర్మన్ డా॥ పవన్ కళ్యాణ్ అధ్వర్యంలో స్థానిక మోడల్ స్కూల్‌కు కుట్టుమిషన్ పంపిణీ చేశారు. తమ సంస్థ ఐదో వార్షికోత్సవం సందర్భంగా తమవంతు సహకారం అందించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డా॥ ఉమాపతి, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, కోశాధికారి మునిరత్నం, ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, మాజీ ప్రిన్సిపాల్ మురళిమోహన్, సంస్థ సభ్యులు, పిసి ఛైర్మన్ మంజునాథ్ పాల్గొన్నారు.




పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పురవీధుల్లో ఘటోత్కచ వాహనం వివిధ వేషాలతో ఊరేగింపు

## చిత్తూరు డివిజన్
చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సెప్టెంబర్ 2న కుప్పంలో మెగా జాబ్ మేళా
### - ఎమ్మెల్సీ భరత్




కుప్పం, ఆగస్టు 26 ప్రభాతవార్త
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ) అధ్వర్యంలో దివంగత సిఎం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 2న కుప్పంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. శనివారం జాబ్ మేళా పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ జాబ్ మేళా జరుగుతుందన్నారు. నిరుద్యోగయువతకు ఉపాధి కల్పించేందుకే ఈ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామన్నారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9963561755,9390504632నెంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గపద్మిని, మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ పెద్దన్న, డిఆర్‌డిఎ అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి కాలనీలో చోరీ

కుప్పంరూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త



కుప్పం మున్సిపల్ పరిధి అమరావతి కాలనీలో నివాసం ఉంటున్న షణ్ముగం ఇంట్లో చోరీ జరిగినట్లు బాధితుడు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం తన కుటుంబంతో సహా బయటకు వెళ్లామని అయితే శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు తమ ఇంట్లో ప్రవేశించి ఇంట్లో ఉన్న ముప్పై వేల నగదు, పది గ్రాముల బంగారం,150గ్రాముల వెండితో సహా సుమారు తొంభైవేల దాకా దోచుకుపోయారని పేర్కొన్నాడు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు.

## విజయం సైన్స్ అండ్ అర్ట్స్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం



చిత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త:
చిత్తూరు విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం శనివారం మిట్టూరులోని ఆర్‌ఎల్‌ఎన్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలమనేరు మథర్‌థెరిసా విద్యా సంస్థల ఛైర్మన్ రవీంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై తాను చిన్న ఉద్యోగిగా జీవితం ప్రారంభించి స్వశక్తితో ప్రతి మెట్టు ఎక్కి ప్రస్తుతం నెలకు కోటి రూపాయల జీతాలు ఇచ్చే స్థాయికి ఎదిగానన్నారు. విద్యార్థులు ఎంత ఉన్నత స్థాయికి చేరినా రోజు తమ కుటుంబ సభ్యులతో పది నిమిషాల పాటు గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో దయానందరెడ్డి, చార్టెడ్ అకౌంటెడ్ సురేష్‌కుమార్, విజయం విద్యా సంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి, అకాడెమిక్ డైరెక్టర్ ఎం. శైలజామూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గూడూరు డివిజన్
గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## కారూరులో దాడి : ఒకరికి గాయాలు

తడ, ఆగస్టు 26, ప్రభాతవార్త
తడ మండలం కారూరులో శనివారం ఒకరిపై దాడి జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆంబాకం మునస్వామి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుమార్, జీవా అనే ఇద్దరు తనమీద దాడి చేసి గాయ పరిచారు. నింతులు కట్టుకుంటున్న ఇంటి నిర్మాణానికి అప్రూవల్ లేదని పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినందుకే ఈ దాడి జరిగినట్లు బాధితుడు పేర్కొన్నారు.

## కోట క్రాస్‌రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం



కోట, ఆగస్టు 26 ప్రభాతవార్త
కోట క్రాస్‌రోడ్డు వద్ద ధాన్యం లారీలు శనివారం సాయంత్రం ఒక్కసారిగా ఆగిపోవడంతో ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఇక్కడ వే బ్రిడ్జి ఉండటంతో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నుంచి అధిక బరువుతో వస్తున్న లారీలు ఈ వే బ్రిడ్జి వద్ద కాటా వేసుకోవాల్సి ఉంది. దీంతో ఒక్కసారిగా లారీలన్నీ రావడంతో క్రాస్‌రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అటు ఇటూ వాహనాలు వెళ్లలేక ఇబ్బంది కలిగింది.

## వీరారెడ్డిసత్రంలో టిడిపి భవిష్యత్ గ్యారెంటీపై ప్రచారం

కోట, ఆగస్టు 26 ప్రభాతవార్త
కోట మండలం వెంకన్నపాలెం పంచాయతీలోని వీరారెడ్డిసత్రం గ్రామంలో శనివారం భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో టిడిపి మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు కోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, వెంకన్నపాలెం సర్పంచ్ కె.మధుసూదన్ యాదవ్ సారథ్యంలో మహాశక్తి కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక టిడిపి నాయకులు మహాశక్తి కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. గూడూరు పట్టణ మహిళా నాయకురాలు శ్రావణికి మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి మహాశక్తి కరపత్రాలు పంపిణీ చేశారు. మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళల అభ్యున్నతి కోసం మేనిఫెస్టోతో పథకాలు ముందుకు నడిపిస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు జలీల్ అహ్మద్, బిసిసెల్ నాయకులు తీగల సురేష్‌బాబు, పట్టణ అధ్యక్షులు షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో టిటిడి పవిత్రతను మంటగలిపారు

కోట, ఆగస్టు 26 ప్రభాతవార్త
వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను మంటగలిపారని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ బిసిసెల్ నాయకులు తీగల సురేష్‌బాబు మండిపడ్డారు. ఆయన శనివారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అభియోగాలు ఎదుర్కొంటున్న శరత్‌చంద్రారెడ్డిని బోర్డుసభ్యునయిడిగా ఎంపిక చేశారని విమర్శించారు. సీఎం జగన్ పెట్టిన కష్టాలు మరచిపోకుండా కార్యకర్తలు మరింత కసితో పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఇసుక సత్యాగ్రహం పేరుతో ఈ నెల 28 నుంచి మూడురోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి 45 రోజుల పాటు బాబు షూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కోటి ఇళ్లను సందర్శించేలా ఈ కార్యక్రమాన్ని పార్టీ రూపొందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ తప్పుడు విధానాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లేలా సభలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ నెల 31న యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరుకుంటుందని చెప్పారు.

## వైసిపి నాయకులు, కార్యకర్తలు సైనికులు వలే పనిచేయాలి
### నియోజకవర్గ పరిశీలకులు పర్వతరెడ్డి చంద్రశేఖరెడ్డి



వెంకటగిరిరూరల్ ఆగస్టు 26 ప్రభాతవార్త:
వెంకటగిరి నియోజకవర్గంలో వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలల్లో సైనికులు వలే పని చేయాలి తూర్పు రాయలసీయ ఉపాధ్యాయ ఎంఎల్‌సి మరియు వెంకటగిరి వైసిపి నియోజకవర్గ పరిశీలకులు సియం జగన్ మోహన్‌రెడ్డి కి అత్యంత సన్నిహితులు పర్వతరెడ్డి చంద్రశేఖరెడ్డి అన్నారు.శనివారం వెంకటగిరి మండల పరిషత్ కార్యలయంలో పట్టణ రూరల్ నాయుకులతో అయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లడుతూ వైసిపి పార్టీ అత్యం త భారీ మోజారిటి వచ్చే నియోజకవర్గం వెంకటగిరి అసెంబ్లీ నియోజక వర్గమేనని నియోజకవర్గం వైసిపి పార్టీ చేసిన అభివృద్ది అదేవిదంగా అన్ని వర్గల ప్రజలకు నేరుగా సంక్షమ పదకాలు చేరడంతో పాటు ఎంలాటి అవినీతి కి చోటు లేకుండా అందరికి లబ్ది చేందడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ని రెండవ సారి ముఖ్యమంత్రి చేయాడానికి వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.అంతే కాకుండా గ్రామ స్థాయి నుంచి వైసిపి ఎంతో బలోపేతం అయినట్లు తెలిపారు. అదేవిదంగా వెంకటగిరి నియోజకవర్గంలో అన్ని మండలలల్లో నాయుకులు కార్యకర్తలతో ఎప్పటికప్పుడు సమన్యపరుస్తూ వెంకటగిరి నియోజకవర్గం వైసిపి పార్టీకి కంచు కోట అయ్యేవదంగా నిరంతరం శ్రమిస్తామని తెలిపారు.అనంతరం వెంకటగిరి వైసిపి నియోజకవర్గ పరిశీలకులు పర్వతరెడ్డి చంద్రశేఖరెడ్డి ని వైసిపి రూరల్ నాయుకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తంబిరెడ్డి శివరెడ్డి,సద రెడ్డి,రాజేంద్ర,సర్పచ్‌ల సంఘం అద్యక్షడు మస్తాన్.రాచంద్రరెడ్డి,కుమార్ , తదితరులు కార్యక్రమంలో పాల్గోన్నారు.

## పట్టణ అభివృద్ధికి పెద్దల సూచనలు సలహాలు తీసుకుంటా
### - వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



వెంకటగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త:
పట్టణ అభివృద్ధికి పెద్దలు సూచనలు, సలహాలు అవసరమని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణం 21, 22 వార్డులలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలిచే ప్రజా ప్రతినిధులను ఎప్పుడు ప్రజలకు సేవకుల మాదిరి ఉంటామన్నారు. స్మశానానికి దారి చూపాలని స్థానికులు కోరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలువురు సంక్షేమ పథకాలు రావడంలేదని ఫిర్యాదు చేశారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ ఉమామహేశ్వరి, వైసీపీ పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు, కౌన్సిలర్లు ధనియాల రాధా, వహీదా, కళ్యాణి, పూజా లక్ష్మీ, నారాయణ, గోపాలకృష్ణ, కృష్ణమూర్తి, వైసీపీ నేతలు మురళీకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో దుష్ట శక్తులను ఫుట్‌బాల్ ఆడుకుంటారు
### - వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త: 2024లో జరిగే ఎన్నికల్లో వెంకటగిరి వాసులు దుష్ట శక్తులను ఫుట్‌బాల్ ఆడుకుంటారని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. తాను ఫుట్‌బాల్ క్రీడాకారుడినని తెలిపారు. ఎమ్మెల్యే ఆనం తనపై పలు రకాల విమర్శలు చేశారని తెలిపారు. యువత చదువుతో పాటు ఆటల పోటీలపై దృష్టి సారించాలని తెలిపారు. క్రీడలు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, వైసీపీ పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు, నాయకులు లక్కం వేణు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత శిక్షణ సంస్థకు దేశస్థాయిలో గుర్తింపు తీసుకొస్తా
### - రాష్ట్రష కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



వెంకటగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త: దేశంలోనే ప్రసిద్ధి గాంచిన భారతీయ చేనేత శిక్షణ సంస్థకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే 7వ దిగా చేనేత శిక్షణను స్థాపించారని, అయితే తగిన గుర్తింపు రాలేదన్నారు. పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పూర్వపు విద్యార్థులతో మాట్లాడినట్లు తెలిపారు. సెప్టెంబర్ 8వ తేది వెంకటగిరిలోని నేదురుమల్లి భవనంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా అందరూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. చేయని వారు కూడా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చునని తెలిపారు. జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అందరూ విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

## మథర్ థెరిసా సేవలు భారత వనిలో మరవలేని
### : అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె జె ప్రకృతి కుమార్



వెంకటగిరిరూరల్ ఆగస్టు 26 ప్రభాతవార్త: ఇతర దేశంలో జన్మించి మన భారత దేశంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి గోప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోన్న మహోన్నత మైన వ్యక్తి ఒక్క మథర్ థెరిసా మాత్రమేనని భారత వనిలో ఆమె సేవలు ఇప్పటికి మరిచి పోలేనవని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె జె ప్రకృతి కుమార్ అన్నారు.శనివారం మదర్ దెరిసా జయంతి సందర్బంగా స్వామి వివేకనంద యువసైన్యం ఆద్వర్యంలో 700 వ సేవ కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు ,పండ్లు బిస్కెట్లు పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఎపిపి ప్రకృతి కుమార్ మాట్లడుతూ యువత అందురులో సేవ భావం కల్గి ఉండాలని అందుకు మథర్ థెరిసాను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యనరకమంలె వివేకనంద యువ సేన సభ్యులు ధినయాల శ్యాం కుమార్,చినమద్దిరి గోపినాథ్,జిమ్ పణీంద్ర,కోటేశ్వరరావు, రాజేంద్ర,అఖిల్,మురళిరెడ్డి,విజయ్‌కుమాఱ,గుణ భూషన్ తదితరలు కార్యక్రమంలో పాల్గోన్నారు.

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డికి సన్మానం



పెళ్లకూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త
తిరుపతి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎంపికైన మద్దాలి సోమశేఖర్‌రెడ్డి శనివారం ఎన్‌డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారా యణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సత్య నారాయణరెడ్డి స్వగ్రామమైన పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామానికి మద్దాలి సోమశేఖర్‌రెడ్డి వెళ్లారు. ఎన్‌డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారా యణరెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యల ఆశీస్సులతో తనకు ఈ పదవి లభించిందని మద్దాలి సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్దాలి సోమశేఖర్‌రెడ్డిని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి శాలువా కప్పి సన్మానించారు.

## విధి నిర్వహణతో విధేయత పాలనలో స్వచ్ఛత సమన్వయంతో ముందుకు

గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త
ఏ పరిస్థితుల్లో ఉన్న నీ కర్తవ్యాన్ని సంతృప్తిగా పూర్తి చేయగలగిన రోజే చేస్తేన్న వృత్తికి న్యాయం చేసిన వారవుతారు. గూడూరు ఆర్డీవో మీసాల కిరణ్ కుమార్ గూడూరు ఆర్డీవో , గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గూడూరు డివిజన్ పరిధిలో కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు మండలాలు, దక్కిలి, వెంకటగిరి, బాలాయపల్లి, మండలాల్లో భూ సమస్యలకు పరిష్కారం చూపుతూ జగనన్న భూ సర్వే, భూ రక్ష పథకాన్ని వేగవంతం చేసి తహశీల్దార్లు, రెవెన్యూ సర్వే సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పరిపాలనను గాడిలో పెట్టి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. ఏడాదిన్నర క్రితం ఆర్డీవోగా విధుల్లో చేరినప్పటి నుంచి విధి నిర్వహణలో అలుపు లేకుండా క్షణం తీరిక లేకుండా అలుపెరగని అధికారిగా పెండింగ్ సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపుతూ ముందుకెళుతున్నారు.

# తిరుపతి డివిజన్

## రక్తదానం ప్రాణదానంతో సమానం




శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త : పట్టణంలోని ఎంజిఎం గ్రూప్ సంస్థ చేసే ప్రతి కార్యక్రమం అభినందనీయం అని ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. ఎంజిఎం ఆస్పత్రి ఛైర్మన్ గుడ్లూరు మల్లిఖార్జున్‌నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఎంజిఎం ఆస్పత్రిలో పలుసేవా కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 100మంది రక్తదానం చేశారు. రక్తదానశిబిరంలో ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ పాల్గొని రక్తదానం చేశారు. ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోరి అతి తక్కువ ధరకే ఫ్యామిలీ హెల్త్‌కార్డుని ప్రజలు అందించారు. సేవా కార్యక్రమాలలో భాగంగా పవిత్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది మల్లికార్జున నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ఎంజిఎం గ్రూప్‌పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈఏడాది నుంచి ఫ్యామిలీ హెల్త్ కార్డుని అతి తక్కువ ధరకే అందించడం ధరకే అందించడం అభినందనీయం అన్నారు. ఎంజిఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు మల్లిఖార్జున్ నాయుడు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోరి యంజిఎం హాస్పిటల్ ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో ఎంజిఎం ఆస్పత్రి డైరెక్టర్ గుడ్లూరు మయూర్ పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను ఆర్డీవో కోర్టులో పరిష్కరించుకోవచ్చు



శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో ఉన్న అన్నదాతల భూస మస్యలను ఆర్డీవో కార్యాలయంలో ప్రతి శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్‌ఓఆర్ కోర్టులో పరిష్క రించుకోవచ్చని శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ అధికారి కెఎస్.రామారావు అన్నారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడు తూ ఆర్‌ఓఆర్ కోర్టు ద్వారా సాధ్యమైనంత వరకు భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. రెవెన్యూ డివిజన్‌లో అత్యధికంగా భూసమస్యలు ఉన్నాయని వీటిని సులభతరంగా ప్రతి శనివారం నిర్వహించే ఆర్‌ఓఆర్ కోర్టులో పరిష్కరించుకునే వీలుంటుందన్నారు. ఆర్డీవో సమక్షంలో న్యాయవాదులు బాధితుల సమక్షంలోవిచారణ జరిపి న్యాయం చేసేందుకు రెవెన్యూశాఖ ఆర్‌ఓఆర్ కోర్టు నిర్వహిస్తుందన్నారు. డివిజన్ పరిధిలోని 15 కేసులను విచారణ చేశారు. కేసులకు సంబందించి వాద ప్రతివాదనలు వినిపించారు. కొన్ని కేసులకు సంబందించి వాయిదాలు కోరారు. కేసులను సమీక్షించిన ఆర్డీవో రామారావు భూసమస్యలు పరిష్కరించే విధంగా తగిన ఆదేశాలు ఇచ్చారు.

## ఎంత మంది ఆడబిడ్డలుంటే అందరికి రూ.15వేలు



శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 26 ప్రభాతవార్త : ఇంటిలో ఎంత మంది ఆడబిడ్డలుంటే ప్రతి ఒక్కరికి ఏడాదికి రూ.15వేల చొప్పున ఆర్ధిక సహా యం అందిస్తామని తెలుగుదేశం నాయకులు మండలంలోని అక్కూ ర్తిలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. శనివారం పార్టీ ఆదే శాల మేరకు అక్కూర్తి పంచాయతీ లో కార్యక్రమాలను ఏర్పాటు చేసా రు. క్లస్టర్ ఇన్‌చార్జి, మాజీ శ్రీకాళహస్తి మార్కెటింగ్ కమిటి అధ్యక్షులు రంగినేని చెంచయ్య నాయుడు సారధ్యంలో ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్‌రెడ్డిని శాసనసభ్యుడుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడును గెలిపించు కొనుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపు నిచ్చారు.రాబోవు ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు అమలు చేసే పథకాల మినిమెనిఫేస్టోను విడుదల చేసారు.విజన్‌గల నాయకుడు చంద్రబాబు నాయుడు పథకాలు రూపకల్పన చేస్తే అది సామాన్యులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమాల్లో చెంచయ్య నాయుడుతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు కామేష్‌యాదవ్,, క్లస్టర్ ఇన్‌చార్జి బత్తిరెడ్డి, తెలుగుయువత అధ్యక్షుడు డాక్టర్ కృష్ణయాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు తాటిపర్తి రవీంద్రా రెడ్డి, దొరైరాజ్‌రెడ్డి, సతీష్,వెంకటముని, సుబ్రమణ్యం నాయుడు, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి,కుమారి, శ్రీలక్ష్మీ, ఊహా, జయశ్రీ,మాధవి, సుబ్ర మణ్యం, శివప్రసాద్, సుదర్శన్, సునీత, శ్రీనివాసులు,గంగయ్య, తిరుపాలు, నరేష్, బలరామయ్య, కృష్ణమనాయుడు పాల్గొన్నారు.

## నేటి నుంచి పవిత్రోత్సవాలు:

శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం తొండమ నాడులో వెలసిన అభయ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నేటి నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు వివరించారు.ఆదివారం సాయంత్రం అంకురార్పరణతో పవిత్రోత్సవాలు ప్రారంభమౌతా యని తెలిపారు. సోమవారం ఉదయం పవిత్ర ప్రతిష్ట, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు ఆగస్టు 29న పవిత్ర సమర్పణ సాయంత్రం చతుష్టానార్చన నిర్వహించబడుతుందని నిర్వాహకులు వివరించారు. ఆగస్టు 30 ఉదయం మహాపూర్ణాహుతి, పవిత్ర వితరణ,స్నపత తిరమంజనం, చక్రస్నానంతో పవిత్రోత్సవాలు ముగుస్తాయని టెంపుల్ ఇన్స్ పెక్టర్ రవి వివరించారు. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ అధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు.

## తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చు : ఎంఎల్ఏ



శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు చదువు విలువ తెలుసుకొని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నా రు. శనివారం పార్టీ కార్యాలయ ంలో ఓ గ్రామీణ విద్యార్థి ఉన్నత చదువుల కోసం రూ.లక్ష విరాళం అందించారు. శ్రీకాళహస్తి పట్టణం లోని రెవెన్యూ కాలనీలో నివాస ముంటున్న శ్రీకాళహస్తి మండలం బ్రాహ్మణ పల్లికి చెందిన వి.శివకృష్ణమనాయుడుకు అమెరికాలో చదివే అవకాశం వచ్చింది. అయితే శివకృష్ణమనాయుడుకు ఆర్థిక స్థోమత లేకపోవటం తో పలువురు ఈ అంశాన్ని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దృష్టికి తెచ్చారు. చదువులకు సంబంధించి వెంటనే స్పందించే ఎంఎల్ఏ ఆ విద్యార్థికి తన వంతు సహాయంగా రూ.లక్ష నగదును అందజేసారు.ఈ కార్యక్రమాల్లో హరినాయుడు, రత్నంరెడ్డి,రిటైర్డ్ ఉపాధ్యాయుడు స్వర్ణమూర్తిలు పాల్గొన్నారు.

## సచివాలయంలో పద్ధతులు మార్చుకోండి : కమిషనర్



శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పురపాలక సంఘంలోని సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు పద్ధతులు మార్చుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు హెచ్చరిం చారు. మున్సిపల్ పరిధిలోని సచివాల యాల పని తీరును ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. కూరగాయాల మార్కెట్ సమీపంలోని సినిమావీధి-3 సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్ అక్కడి పరిస్థితిని చూసి అవాక్కయ్యారు. అయితే సిబ్బందిని సునిశితంగా మందలిస్తూ పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. సచివాయల ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీ తనంగా ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని సూచించారు. ప్రతి సచివాలయ ఉద్యోగి విధి నిర్వహణలో జవాబుదారీ తనంతో నడుచుకోకుంటే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

## అకడమిక్ కన్సల్టెంట్ల అసంబద్ధ వైఖరిపై ఉన్నతాధికారుల ఆగ్రహం

తిరుపతి (క్రీడా), ఆగస్టు 26ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్లు మూడు రోజులుగా చేస్తున్న నిరసనలు శృతి మించడంపై ఎస్వీయూ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసారు. విశ్వవిద్యాలయ విసి, రిజిస్ట్రార్‌లను వైయక్తికంగా, అనవరంగా నిందించడం, ఉన్నత విద్యామండలి అధికారులపై మీడియాల్లో అవాకులు చవాకులు పేలడంపై ఉపకులపతి ఆచార్య రాజా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 110 జీవోను కొన్ని విశ్వవిద్యాలయాలు అమలుపరచాయని, ఎస్వీయూలో అమలు చేయటానికి పాలకమండలిలో ఉంచేందుకు సిద్ధమౌతున్న సందర్భంలో, ఇసిలో పట్టడానికి ముందే అకడమిక్ కన్సల్టెంట్లు ఈ విధమైన నిరసనకు దిగడం నియమాలను ఉల్లంఘించడమేనని అన్నారు. విశ్వవిద్యాలయ ప్రతిష్ట మసకబార్చే చర్యలను సహించబోమని, నియామాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న వారిపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. సంయమనంతో వారు నిధులకు హాజరై, సామరస్య పరిష్కారం దిశగా ఆలోచించాలని తెలిపారు.

## సర్వే పరీక్షలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదు

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 26ప్రభాతవార్త : ఈ నెల 27వ తేది ఆదివారం శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల, తిరుపతి నందు గ్రామ రెవెన్యూ అధికారులకు జరుగు సర్వే పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు జేసి డికె బాలాజీ పలు సూచనలు చేస్తూ పరీక్ష హాల్ నందు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. ఇందులో ముఖ్యంగా రేపటి పరీక్షకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరములు, స్టడీ మెటీరియల్స్, స్మార్ట్ వాచీలు, మొబైల్ ఫోనులు పరీక్ష హాలు నందు అనుమతిం చబడవని అభ్యర్థులందరూ దయచేసి పై సూచనలను పాటించి సహకరించాలని ఆయన తెలిపారు.

## జాతీయ స్థాయి జూడో పోటీలకు జిల్లా క్రీడాకారిణులు




తిరుపతి (క్రీడా), ఆగస్టు 26 ప్రభాతవార్త : నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించి ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 01 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి జూనియర్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించిన చిత్తూరు జిల్లా క్రీడాకారిణులు లావణ్య, ఝాన్సీలకు జిల్లా జూడో సంఘం, జెన్ అకాడమి ఛైర్మన్ దివాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డిలు ఇచ్చిన యూనిఫామ్, ఆర్థిక సాయాన్ని అధ్యక్షులు రాజేష్, కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్‌లు క్రీడాకారిణులకు అందజేసారు. పేద క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ వారికి చేయూతనిస్తున్న దివాకర్ రెడ్డి, భానుప్రకాష్ రెడ్డిలను అభినందిస్తూ, జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనపరచి క్రీడాకారులు పతకాలతో తిరిగిరావాలని ఆశీర్వదించారు.

## ఉత్సవాలలో ఉభయదాతలుగా కొటాల దంపతులు



చంద్రగిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త: మహాభారత ఉత్సవాలలో శనివారం రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్ర శేఖర్‌రెడ్డి, కొటాల పద్మజ దంతులు దాతలుగా వ్యవహరించారు. పినపెద్ద విరూపాక్షి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహా భారత ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం ధర్మారాజుల వారి ఆలయా నికి చేరుకున్న పద్మజ చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు శ్రీధర్మరాజుల వారికి, ద్రౌపదీ అమ్మవారికి సారెను సమర్పించారు. ఆలయ పూజారి వీరికి సాదర స్వాగతం పలికి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్ధప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, బండారు హేమచంద్రారెడ్డి, కొత్తపాటి కోటీశ్వర్‌రెడ్డి, బుల్లెట్ బాలు, మట్టి నవీన్ రెడ్డి, తదితరులలు పాల్గొన్నారు.

## అలరించిన భార్గవ రాముడు గౌరమ్మ కథ



తిరుపతి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త: పరశరాముడు (భార్గవ రాముడు) చెల్లెలు గౌరమ్మ కథ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నది. మండల పరిధిలోని కాలూరు, అరుందతీ వాడలో శ్రీరేణుక మాతమ్మ వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర వ్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం అమ్మవారి ఆలయంలో అమ్మవారి ముగ్గులు తీర్చిదిద్ది, దిష్టి చుక్కలు అమర్చి, భక్తిప్రపత్తులతో నైవే ద్యం సమర్పించారు. రాత్రి ఆలయ ఆవరణలో జమదగ్ని మహర్షి కుమార్తె, పరశురాముడు (భార్గవ రాముడు) చెల్లెలు గౌరమ్మ కథ కన్నులకు కట్టినట్లు వినిపించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి రావు, పి.మణికంత, బి.మునెయ్య, డి.మురళి, కె.గోపి, గోవర్ధన్ కుమార్, కె.గురవయ్య, ఏ.వెంకటయ్య, పి.మునిరాజరాకేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఘన సన్మానం

నారాయణవనం, ఆగస్టు 26 ప్రభాతవార్త : రాష్ట్ర అటవీ, భూగర్భ, గనుల శాఖ మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం సత్యవేడు ఎమ్మెల్యే తనయుడు, జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్ దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. సత్యవేడు నియోజకవర్గం నాగలాపురంలో ఆస్పత్రి భవన ప్రారంభోత్సవానికి వెళ్లే మార్గంలో మంత్రి పెద్దిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆయనతో పాటు ఎంపిపి పి దివాకర్‌రెడ్డి, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో 3వ వార్షికోత్సవం

నారాయణవనం, ఆగస్టు 26 ప్రభాతవార్త : మండలంలోని పాలమంగళం ఉత్తరపుకండ్రిగలో వెలసిన శ్రీ సాయిబాబా ఆలయంలో 3వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం(నేడు) ఘనంగా జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు పాల్గొని తరించాలని కోరారు.

## చెంచమ్మ ఆలయంలో ఘనంగా వరలక్ష్మీవ్రతం పూజలు



నారాయణవనం, ఆగస్టు 26 ప్రభాతవార్త : మండలంలోని వెత్తలతడుకు పంచాయతీ చిరంజీవి ఎస్టీ కాలనీలో వెలసిన చెంచమ్మ అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రత పూజలను రెండవ రోజు శనివారం కూడా ఘన ంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి అమ్మవార్లకు ఘనంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మహిళా భక్తులకు చీరలు, జాకెట్లు, పూలను పంచిపెట్టారు.

## యధావిధిగా నిర్వహించుకోవచ్చు

నగరి, ఆగస్టు 26 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నగరి పట్టణంలో షాపులు మూసి వేయాలంటూ పుకార్లు వస్తుండడంపై మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి స్పందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న విద్యాదీవెన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడానికి ఈ నెల 28న నగరి పట్టణానికి వస్తున్నారని, ఈ పర్యటనలో రోజువారి కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు లేవని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని దుకాణదారులు, వ్యాపారస్తులు దుకాణాలు మూసి వేయాల్సిన అవసరం లేదని వారి విధులను వారు యధావిధిగా నిర్వహించుకోవచ్చన్నారు.

## భద్రత ఏర్పాట్లపై అధికారుల సమీక్ష



నగరి, ఆగస్టు 26 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏఎస్ఎల్(అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెన్స్) నిర్వహణ, హెలిప్యాడ్, సభా వేదిక వద్ద ముఖ్యమంత్రి భద్రతపై ఉన్నత స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ షన్మోహన్, జిల్లా ఎస్పీ వై.రిషాంత్‌రెడ్డి శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బందోబస్తు పటిష్టంగా ఉండాలని పోలీసులకు సూచనలు చేశారు. సీఎం తిరుగు ప్రయాణం అయ్యే వరకు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా గట్టిభద్రత కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వైద్యశాఖ వారు స్పెషలిస్టు డాక్టర్లఏర్పాటు, అంబులెన్స్, సేఫ్ హౌస్, సేఫ్ ఆస్పత్రి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీకి చేపట్టవలసిన చర్యలు, ఫుడ్ సేఫ్టీపై సంబంధిత శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

## పవర్‌లూమ్స్‌500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలి



నగరి, ఆగస్టు 26 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న భారా లు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉపాధి, కరెంటు చార్జీలు తగ్గించాలని సీపీఎం ఆధ్వ ర్యంలో 30 నుంచిసెప్టెంబరు 4 వరకు జరుగుతున్న సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ శనివారం నగరి అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి గంగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడి ప్రజలపై భారాలు వేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కర ణలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తూ రాష్ట్రంలోవిద్యుత్‌చార్జీలు భారీగా పెంచిందని పవర్‌లూమ్స్ కార్మికులకు ఉచిత విద్యుత్ అమలుచేస్తానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల తరువాత కూడా ఇప్పటి వరకు అమలుచేయకపోవడం దారుణమన్నారు. ఇసీపీఎం చేస్తున్న సమరభేరి కార్యక్రమం 30 నుంచి ఒకటి వరకు విస్తృత ప్రచారం నిర్వహించి ఒకటిన సమస్యలపై సచివాలయ వద్ద వినతిపత్రాలు సెప్టెంబరు 4న మండల కార్యాలయం వద్ద ధర్నాలు జరుగుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బయట వారిని సర్వే చేసి పాఠశాలలో చేర్పించాలి



పుత్తూరురూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త: మండల అభివృద్ధి కార్యాలయంలో గ్రామ సచివాలయ, పట్టణ సచివాలయాల్లో పని చేస్తున్న ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లకు సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి ఇందిర మ్మ, మండల విద్యాశాఖ అధికారులు తిరుమ లరాజు, బాల సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మాట్లాడుతూ 5 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వరకు గల బడి బయట వారిని సర్వే గుర్తించి పాఠశాలల్లో, కాలేజీల్లో వంద శాతం ఉండేలా ప్రణాళికాబద్ధంగా పాఠశాల, కళాశాల యాజమాన్యాలు చైల్డ్ ఇన్ఫోపోర్టల్‌లో నమోదు చేయాలని ప్రతి బడిఈడు పిల్ల వాడు బడిలో ఉండేలా అందరూ కలసికష్టగా పని చేయాలని తెలిపారు. ఈ సర్వే 2వ తేదీ లోపు పూర్తి చేయాలని తెలిపారు. అలాగే మండల విద్యాశాఖ అధికారులు, సీఆర్పీలు ప్రతిరోజు సచివాలయానికి వెళ్లి వెల్ఫేర్ అసిస్టెంట్లతో, వలంటీర్లతో మాట్లాడి ఈ సర్వేని పూర్తి చేయాలని ఆమె కోరారు.

## ద్రౌపదీదేవి అమ్మవారిని దర్శించుకున్న గాలి భానుప్రకాష్



పుత్తూరురూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజులస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ హాజరై విశేష పూజలుచేశారు. ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన రథోత్సవంలో పాల్గొరి రథాన్ని లాగారు. ఆయనతో పాటు తెలుగుదేశం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎల్లమ్మతల్లి గ్రామోత్సవం



వడమాలపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త: మండలంలోని కాయంపేట దళిత వాడలో శనివారం ఎల్లమ్మతల్లి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే గ్రామ దిగ్బంధన మహోత్సవంలో భాగంగా శనివారం ప్రాణ ప్రతిష్ట పూజ, నవగ్రహ అష్టపూజ, గంగాదేవి పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఊరేగింపుగా పసుపునీల్లు, నారికేళాలు తీసుకెళ్లి సమర్పించారు. కార్యక్రమంకాయం పంచాయతీ మాజీ సర్పంచ్ వెంకట సుబ్బయ్య, గోవర్ధన్‌రావు, ఉమాపతిరావ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఫ్రూట్‌డే సంబరాలు



శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల్లో ఫ్రూట్ డేను నిర్వహించారు. చిన్నారులకు ఫ్రూట్స్‌కు సంబంధించిన పేర్లు వాటి ప్రాధాన్యతను తెలియ జేయుటకు పాఠశాల ప్రయత్నం అభినంద నీయం. ఈ పాఠశాలలో చిన్నారులకు సామాజిక అవగాహనతో పాటు విజ్ఞానాన్ని అందించుటకు పాఠశాల నిర్వాహకులు చెవిరెడ్డి మధుసూధనరెడ్డి తమ సిబ్బందికి దిశ దేశ నిర్దేశం చేస్తున్నారు. బేబి క్లాస్ నుంచే చిన్నారుల్లో విజ్ఞానాన్ని అందించుటకుప్రయత్నం చేస్తున్నారు. శనివారం చిన్నారులకు ఫ్రూట్స్ డే సందర్భంగా చక్కగా స్టాబరి ఇతర ఫలాలకు సంబంధించి అవగాహన కల్పించుటకు ప్రయత్నించారు. ప్రతి ఒక్కరూ నిత్యం తాజా ఫలాలను తినాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు ప్రశాంతి,శ్రీలత, సారిక, జానకి, జీవిత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 5న మండల సర్వసభ్య సమావేశం

తొట్టంబేడు, ఆగస్టు 26 ప్రభాతవార్త : సెప్టెంబర్ 5వ తేదీన మంగళవారం ఉదయం 10.30గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించ నున్నట్లు ఎంపిపి ఉన్నం నిర్మల, ఎంపిడిఓ కె.సురేష్‌బాబు తెలిపారు. సమావేశానికి అన్నిశాఖల ప్రజా ప్రతినిధులు తమ నివేదికలతో తప్పకహజరు కావాలని లేకుంటే చర్యలు తప్పవని ఎంపిడిఓ సురేష్‌బాబు తెలిపారు. హాజరు కాని వారిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని ఎంపిడిఓ తెలిపారు.

## అమ్మవారి భక్తులకు అన్నదానం



తిరుచానూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త : తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి పద్మావతి అమ్మవారి దర్శించుకునే భక్తులకు తన వంతుగా ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నారు. ఇందులో భాగంగా ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు నాణ్యతతో పాటు రుచికరమైన అన్న ప్రసాదాన్ని వితరణ చేస్తున్నారు. తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేయడ ంతో స్థానికులు, భక్తులు హర్షం వ్యక్త పరిచారు.

## దుర్యోధనుడి పాత్రధారికి టిడిపి ఘన సన్మానం



పుత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త : పట్టణంలో ప్రసిద్ది చెందిన శ్రీ ద్రౌపది దేవి ధర్మరాజుల రథ యాత్ర సందర్భంగా శనివారం దుర్యోధన, పాండ వుల వేషధారణ పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి రథ యాత్రకు కొంచెం ముందుగా వేషధా రణ ప్రదర్శన ఊరేగింపు ప్రజలను అలరించింది. ఈ సందర్భంగా దుర్యోధన పాత్రధారి అయిన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడును ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.ధనపాల్, రాష్ట్ర తెలుగు యువత మీడియా సమన్వయకర్త, పదో వార్డు ఇన్‌ఛార్జ్ అయిన డి.జి.ధనపాల్‌ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నగరి నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి డి.శ్రీనివాసులు, పదో వార్డు పార్టీ అధ్యక్షుడు రూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులు జాగ్రత్త వహించాలి



శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త : మండలంలోని ఊరందూరులో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో వినియోగదారులు క్లబ్బును ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యా యురాలు రాజకుమారి మాట్లాడుతూ వినియోగదారులు అప్రమత్తంగా ఉండి కల్తీలను వ్యతిరేకించాలని, ఆన్‌లైన్ మోసాలకు, సైబర్ నేరాలకు గురికా కుండా చూసుకోవాలని, ఉచితాలకు లొంగిపోకుండా ఉండాలని బిల్లులు లేకుండా ఎలాంటి కొనుగోలు చేయరాదని కొనుగోలు విషయంలో మోసపోయినపుడు వినియోగదారులు ఫోరాలను ఆశ్రయించి న్యాయం పొందేలా చూడాలన్నారు. పాఠశాల స్థాయి వినియోగదారుల క్లబ్ అధ్యక్షులు సురేష్ మాట్లాడు తూ ఈవిషయాలను తల్లిదండ్రులకు తెలియజేయాలని లేకుంటే వినియోదారుల రక్షణ చట్టంలోకి రాబోమని కాబట్టి డిస్కౌంట్ వలలో పడవద్దని తెలిపారు. కల్తీలను ఎప్పటికప్పుడు ప్రశ్నించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్ధినీ విద్యార్థులు ఉపాధ్యాయులు రమేష్‌బాబు, రజియా, మురళీ, శ్రీనివాసులు, సుమతి, వరలక్ష్మి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశం నాయకుని అరెస్టు చేసి శాంతి భద్రతలను కాపాడండి



ఏర్పేడు (శ్రీకాళహస్తి రూరల్) ఆగస్టు 26 ప్రభాతవార్త : రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ప్రజల్ని రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్గించి రాజకీయ లబ్ది పొందుటకు ప్రయత్ని స్తున్నారని ఆతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని శనివారం ఫిర్యాదు చేసారు. మండల పార్టీ ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కేశవులురెడ్డి పర్యవేక్షణలో వైకాపా శ్రేణులు ఏర్పేడు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమాల్లో కిషోర్‌రెడ్డి, కేశవులురెడ్డితో పాటు మండల కో కన్వీనర్లు వెంకటగిరి హరి, కోఆప్షన్ సభ్యులు బత్తిశెట్టి, మండల మహిళా అధ్యక్షురాలు మంచుసురేఖ, సర్పంచ్ మునిరామయ్య, రావిళ్ళ హేమంత్‌నాయుడు, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, మండల అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, మండల సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు. పోలీసులకు వినతి పత్రం అందించారు.

# స్విమ్స్ వైద్యులకు పదోన్నతులు

తిరుపతి టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థలో దీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న వివిధ విభాగాలలో పనిచేస్తున్న వైద్యులకు పదోన్నతులు కల్పించారు. తిరుపతి తిరుపతి దేవస్థానం ఈవో ఎవి ధర్మారెడ్డి చేతుల మీదుగా వైద్యులకు పదోన్నతుల పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా ఈవో ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ స్విమ్స్ని వైద్యులు దీర్ఘకాలికంగా పదోన్నతుల కోసం అభ్యర్థిస్తున్నారని, వారి యొక్క అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని వారి యొక్క పనితీరును, ప్రతిభను ప్రాదేశికంగా పదోన్నతులు కల్పించామని, ఈ విధంగా పదోన్నతులు పొందిన వైద్యులు తమ యొక్క వృత్తి పట్ల మరింత అంకిత భావంతో పని చేసి స్విమ్స్ ఆసుపత్రి యొక్క అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. త్వరితగతిన వారికి పదోన్నతులు కల్పించి వారి సమస్యలకు పరిష్కారమయ్యే దిశగా ప్రయత్నించి వారికి పదోన్నతులు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. 38 మందికి సీనియర్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్లుగా వివిధ విభాగాల వైద్యులకు పదోన్నతులు ప్రొసిడింగ్స్ ను అందచేయడం జరిగిందన్నారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి సదాభార్గవి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఆదేశానుసారం ఈ పదోన్నతుల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఎవరికి ఎటువంటి అభ్యంతరం కలగకుండా చేయడం జరిగిందని తెలియజేసారు. ఈ పదోన్నతుల ప్రక్రియలో పూర్తిగా సహకరించిన స్విమ్స్ డీన్ డా. అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డా. అపర్ణ, ఆర్.బిట్లకి, మెడికల్ సూపరింటెండెంట్ డా॥రామ్కి కమిటీ సభ్యులను, వారి కార్యాలయ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వైద్యులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో వున్న పదోన్నతుల సమస్యలను పరిష్కరించి మాకు ఆర్డర్స్ను అందజేసినటువంటి తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఎవి ధర్మారెడ్డికి, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి సదాభార్గవికి తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్విమ్స్ ఆసుపత్రి యొక్క అభివృద్ధికి తామందరం కలిసి కట్టుగా కృషి చేస్తామని తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు.



## ఘనంగా కళ్యాణ వేంకటేశ్వరుని ఊంజల్సేవ



నారాయణవనం, ఆగస్టు 26 ప్రభాతవార్త : నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయం శని వారం భక్తులతో కిటకిటలాడింది. అంతకు ముందు అమ్మవారిని, స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అధిరోహించి ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజల్సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి దీపాలను వెలిగించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు. ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్పెక్టర్ భరత్, సిబ్బంది కైలాసం, అర్చకులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ రోడ్లు వేగవంతం చేయండి : కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 26 ప్రభాతవార్త : తిరుపతి నగరంలోని మాస్టర్ ప్లాన్ రోడ్లు వేగవంతం చేయాలని కమిషనర్ హరిత అధికారులకు ఆదేశించారు. శనివారం మాస్టర్ ప్లాన్ రోడ్ల పనుల పురోగతి, టిడిఆర్ బాండ్లు పంపిణీ పై తన ఛాంబర్లో టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టిడిఆర్ బాండ్లు ఇంకా ఇవ్వని వారికి వెంటనే ఇచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే ఎండార్స్మెంట్ ఇచ్చిన వారిని సంప్రదించి వారిచే గిఫ్ట్ డీడ్ ఇప్పించుకోవాలన్నారు. రహదారుల అభివృద్ధికి తమ స్థలాలను ఇచ్చిన యజమానులను ఎన్ని సార్లు కలిసైనా వారి భూములను రిజిస్ట్రేషన్ చేసేలా చూడాలన్నారు. వీటి కన్నా ముందు గిఫ్ట్ డీడ్ ఇచ్చిన వారికి టిడిఆర్ బాండ్లు త్వరితగతిన మనవైపు నుండి ఇప్పించేలా పూర్తి స్థాయిలో పని చేయాలన్నారు. ప్లానింగ్ విభాగంలో ఎటువంటి ఫైళ్లు కూడా పెండింగ్ వుండరాదని చెబుతూ, పెండింగ్ ఫైళ్ళు ఏవైనా వుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అందరూ కలిసి కట్టుగా పని చేసి మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి,అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, టిపిఓలు, ప్లానింగ్ సెక్రటరీలు, సూపరింటెండెంట్ హసీమ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం కబ్జా...!

**ఆలస్యంగా వెలుగులోకి-ఆగమేఘాలపై హెల్త్ శాఖ స్పందన- విఆర్ఎ, సంఘమిత్ర చేతివాటం**

నారాయణవనం, ఆగస్టు 26 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీలో తామరగుంట సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని జెసిబితో పగలకొట్టి ఆపై స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టిన గ్రామ సేవకుడి, వెలుగు పథకంలో పనిచేస్తున్న సంఘమిత్ర చేతివాట ఆక్రమ పనులు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఆక్రమణకు సంబందించి పూర్తి వివరాలు ఇలా వున్నాయి. నారాయణవనం మేజర్ పంచాయతీలోని తామరగుంట సమీపంలో 1971లో అప్పటి సర్పంచ్ సింగిరి కొండయ్య ఆరోగ్యం ఉపకేంద్రం కోసం సుమారు మూడున్నర సెంటల భూమిని ఉచితంగా అందించారు. అందించే సమయంలో అప్పటి ఎపి గవర్నర్ పేరతో రిజిస్ట్రేషన్ కూడా చేయించి వైద్యశాఖ అధికారులకు అప్పగించారు. దీంతో అప్పట్లో ప్రసవం కోసం సబ్ సెంటర్తో పాటు వసతి గదులను కూడా నర్సుల కోసం నిర్మించారు. కాల క్రమేనా సబ్ సెంటర్ శిధిలావస్థకు చేరుకోవడంతో ప్రసవంతో పాటు సబ్ సెంటర్లో కూడా నర్సులు లేకుండా ఖాళీగా వుండిపోయింది. గత కొన్నేళ్లుగా ఈ సబ్ సెంటర్ దుస్థితికి చేరిన వైద్యాశాఖ పట్టించుకోకపోవడంతో నారాయణవనం విఆర్ఎగా పని చేస్తున్న వెంకటేశ్ వెలుగు పథకంలో సంఘమిత్రగా పని చేస్తున్న అతని భార్య సబ్ సెంటర్ భవనాన్ని జెసిబితో కూలగొట్టడంతో సెమెంట్ రాళ్లతో ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఈ సబ్ సెంటర్ ఇరుకైన వీధిలోని సందులో వుండడంతో ఎవ్వరికి అనుమానం కలగలేదు. చివరకు దాత కొండయ్య కుమారుడు సందాల పెరుమాల్కి తెలియడంతో వెంటనే మండల స్థాయి వైద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు శనివారం సంఘటన స్థలానికి చేరుకొని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరికి సమాచారం అందించారు. వైద్యాధికార బృందం శనివారం సాయంత్రం 4గంటలకు పని మనుషులతో నిర్మించి సెమెంట్ గోడలను పగలకొట్టారు. దీనిపై కారణమైనా వెంకటేశ్ని ప్రశ్నిస్తే దౌర్జన్యాన్ని పాల్పడి కోర్టుకు వెళ్తానని బెదిరించాడు. ప్రభుత్వం ఆరోగ్య ఉపకేంద్రం అని తెలిసి కూడా ఆక్రమించిన ఈ విఆర్ఓపై సహకరించిర తహశీల్దార్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. విఆర్ఎ ఆగడాలపై త్వరలో తామే తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని స్థానిక ప్రజలు హెచ్చరించారు.



## కన్వెన్షన్ హాల్ను ప్రారంభించిన మంత్రి



శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి తిరుపతి మార్గంలోని టిఎంవి కండ్రిగ సమీపంలో కొత్తగా నిర్మించిన ఆర్జిఆర్ కన్వెన్షన్ హాల్ను శనివారం రాష్ట్ర విద్యుత్,అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. టిఎంవి కండ్రిగకు చెందిన విద్యావంతుడు రైతు ఆర్.బత్తిరెడ్డి ఇక్కడ కన్వెన్షన్ హాల్కం కళ్యాణ మండపాన్ని నిర్మించారు. ఈ భవనాలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చే ప్రారంభించారు.మంత్రి రాకసందర్భంగా బత్తిరెడ్డి ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. మంత్రికి దుశ్శాలువతో సత్కరించారు.మంత్రితో పాటు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నారు.

## రిటైర్డ్ విఆర్ఓ శ్రీనివాసులరెడ్డి మృతి తీరనిలోటు



చిల్లకూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త : మండలంలోని బల్లవోలు గ్రామానికి చెందిన మాజీ విఆర్ఓ దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి గత కొద్ది రోజుల నుంచి నెల్లూరులో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, అధికారులు, పలు పార్టీ నాయకులు తీవ్ర దిగ్భాంతికి గురైయ్యారుజ పలువురు నెల్లూరులోని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విలాస్ వెనుక తన సొంత నివాసం నందు ఉంచారు. పలువురు నాయకులు, అధికారులు, అభిమానులు అధిక సంఖ్యలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన లేని లోటు తీరనిదని పలువురు తెలిపారు. గతంలో విఆర్ఓగా ఉన్నప్పుడు ఎంతో మంది పేద వారికి సేవలు అందించడం జరిగిందన్నారు. నేడు 10 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో గెరిగెల ఊరేగింపు



వడమాలపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త: స్థానిక అంకాళమ్మ 15వ పుష్కర బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం మహిళలు గెరిగెలతో భక్తిశ్రద్ధలతోఊరేగింపు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అంబళ్లుపోసి నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం గెరిగెలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. కార్యక్రమం ఆలయ ధర్మకర్త ముద్దుకృష్ణయ్య, వడమాల సర్పంచ్ అంజెమ్మల ఆధ్వర్యంలోనిర్వహించారు.

## టిటిడి ఛైర్మన్ నూతన కార్యాలయం ప్రారంభం



తిరుమల,ఆగస్టు26 ప్రభాతవార్తప్రతినిధి: అధునాతనంగా నిర్మితమైన టిటిడి పాలకమండలి ఛైర్మన్ నూతన కార్యాలయం భవనాన్ని శనివారం ఉదయం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి ప్రారంభించారు.అనంతరం టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇది వరకు పలుచోట్ల ఛైర్మన్ కార్యాలయాలు నిర్వహించేవారు. శాశ్వతంగా దాత సహకారంతో ఈ కార్యాలయం భవనం నిర్మితమైంది.

## పవిత్రమండపంలో పవిత్రోత్సవాలకు అంకురార్పణ



తిరుమల,ఆగస్టు26 ప్రభాతవార్తప్రతినిధి: వెంకన్న ఆలయంలో పవిత్రోత్స వాలకు శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణం జరిగింది. ఆలయంలోని పవిత్ర మండపంలో అంకురార్పణ వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అంతకుముందు విశ్వక్సేనాధిపతి ఆలయంనుండి ఊరేగింపుగా వేంచేపుచేశారు.

## ఆటోలు, మోటార్ సైకిల్ దొంగల అరెస్టు

**రూ. 14లక్షల విలువ చేసే ఆరు ఆటోలు, రెండు మోటార్ సైకిళ్ళు స్వాధీనం**



తిరుపతి క్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త : ఆటోలు, మోటార్ సైకిల్ దొంగలను అరెస్టు చేసి 14లక్షల విలువ గల ఆరు ఆటోలు, 02 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా సాయి కుమార్ (27), కె. గణేష్ అలియాస్ జోసఫ్ (19) ఇద్దరు కలిసి తిరుపతి, ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో, రేణిగుంట పరిసర ప్రాంతాలలో అలిపిరి బస్స్టాండ్, తిరుపతి టౌన్, కరకంబాడి రోడ్డు, గూడూరు టౌన్, చిల్లకూరు ఏరియాలలో ఇంటి ముందర పార్క్, చేసిన ఆటో, మోటార్ సైకిళ్లను దొంగలించడమే వృత్తిగా పెట్టుకున్న పాత నేరస్తులు అరెస్టు చేసారు. ఎస్పి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి క్రైం విమల కుమారి, క్రైం డిఎస్పి రవి కుమార్ ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ బివి శ్రీనివాసులు, వెంకటేసులు, ఎస్లు సరస్వతి, క్రైమ్ పార్టీ సిబ్బంది బసవ రాజు రమేష్, రాజశేఖర్, మోహన్, ప్రసాద్లు, నాగరాజా శెట్టిలతో వేర్వేరు బృందాలుగా ఏర్పడి, గాలించి, సదరుదొంగల గురించి రాబడిన సమాచారం మేరకు అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ ముద్దాయిలను అరెస్టు చేసి ఫైకేసును చేధించిన సిఐలు, సిబ్బందిని అభినందిస్తున్నట్లుగా తిరుపతి జిల్లా ఎస్పికి సదరు సిబ్బందికి రివార్డుల నిమిత్తం ప్రతిపాదనలను పంపనున్నట్లు తిరుపతి క్రైం సబ్ డివిజన్ డిఎస్పి జి. రవికుమార్లు తెలిపారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా నాయకులు రాణించాలి

**- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి**



నాయుడుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త : మారుతున్న కాలానికి అనుగుణంగా భారతీయ జనతా పార్టీ నాయకులు రాణించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి అన్నారు. నాయుడుపేట పట్టణంలోని కెకె కల్యాణ సదన్లో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్రెడ్డిలను పార్టీ నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ తనవంతుగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతోనే జిల్లా అధ్యక్షుడిగా సమర్ధవంతంగా సేవలు అందించగలిగానని తెలిపారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనవంతు పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. 2024 ఎన్నికల్లో బిజెపి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శులు కోలా ఆనంద్, మునిసుబ్రహ్మణ్యం, నాయకులు కృష్ణయ్య, విజయ భాస్కర్రెడ్డి, కోటేశ్వరరావు, తంజా మోహన్, రాజశేఖర్రెడ్డి, చిగురాకుల సురేంద్రబాబు, సీనియర్ నాయకులు రవీంద్ర, అమరావతి రామయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నగరికి రేపు సిఎం వైఎస్ జగన్

చిత్తూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సోమవారం నగరిలో పర్యటించనున్నారు. నగరిలో జగనన్న విద్యాదీవెన ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసిక కార్యక్రమం ప్రారంభోత్సవానికి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి హాజరు కానున్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సోమవారం ఉదయం 10.15 గంటలకు నగరిలోని కీలపట్టు వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చేరుకొంటారు. అక్కడి నుండి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి రోడ్డు మార్గాన సభా వేదిక చేరుకొని పలు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శిలాఫలకాలను ఆవిష్కరించి లబ్దిదారులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం కంప్యూటర్ బటన్ నొక్కి జగనన్న విద్యా దీవెన ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసిక లబ్దిని లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 1.25 గంటలకు నగరి డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ చేరుకొని సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరి వెళ్తారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు శనివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు బంగారుపాళ్యం మండలం సంక్రాంతిపల్లెకు చెందిన విద్యాసాగర్ అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తా_న్ని కుటుంబ సభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్, బాబులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం నిందితుడిని టీటీడీ బోర్డు నుంచి తొలగించాలి



తిరుపతి ప్రెస్క్లబ్, ఆగస్టు 26 ప్రభాతవార్త : నూతనంగా ఏర్పాటు చేసి టీటీడీ పాలక మండలి బోర్డు సభ్యులు ఢిల్లీ లిక్కర్ స్కాం నింధితుడుగా ఉన్న శరత్ చంద్రా రెడ్డిని వెంటనేబోర్డు మెంబర్ పదవి నుంచి తొలగించాలని జనసేన పార్టీ నాయకులు కిరణ్రాయల్, రాజా రెడ్డిలు డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్లోబ్లో శనివారం మీడియాతో వీరు మాట్లాడుతూ దొంగల ముఠగా ఏర్పడి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుమల శ్రీవారి ఆలయాన్ని పంచుకునేందకు రాష్ట్ర పాలకులు సిద్దపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని పలు జైలు సందర్శించి అందులో ప్రధానమైన నేరగాళ్లను ఎంచుకుని టీటీడీ బోర్డు పాలక మండలి సభ్యులను ఏర్పాటు చేసినట్లు ఉందని విమర్శించారు. శ్రీవారి భక్తులు చిరుతల దాడిలో బలైపోతుంటే రక్షణ చర్యలు శూన్యమా అని ప్రశ్నించారు. హిందుమతం పై భక్తివిశ్వాసాలు రాష్ట్రలకు లేవని ఎద్దేవా చేశారు. టీటీడీ పాలక మండలి నూతన సభ్యులలో ఉన్న శరత్ చంద్రను వెంటనే తొలగించాలని లేని పక్షంలో అలిపిరి వద్ద పెద్ద ఏత్తున నిరసన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజేష్ ఆచ్చారి, మునస్వామి, కిషోర్, మనోజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న సిఆర్ రాజన్



తిరుచానూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త : తిరుచానూరు మాజీ సర్పంచ్, సినీ నిర్మాత, వన్నెకుల క్షత్రియ సంఘం రాష్ట్ర కోశాధికారి, సిఆర్ రాజన్ శనివారం ఉదయం అమరావతి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తన అనుచరులతో కలసి ఘనంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 1993 నుంచి రాజకీయాలలో ఉంటూ అందరికీ సుపరచితుడు. 2005లో జడ్పిటిసిగా పోటీ చేసినప్పటికీ, 2006లో తిరుచానూరు సర్పంచ్గా గెలిచి, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం 2009 ప్రజారాజ్యం పార్టీలోను, సమైక్యాంధ్ర పార్టీ తరుపున ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయడంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అనుచరులు, అభిమానులు సంపాదించుకున్నారు. ఏదేమైనా సిఆర్ రాజన్ తను ఊహించినట్లే రాబోవు ఎన్నికలలో టిడిపి తరపున ఎమ్మెల్యేగా గెలవాలని ప్రజలకు మరింత సేవ చేయాలని, రాజకీయాల్లో రాణించాలని కోరుకుందామన్నారు.

## నిర్మాణ పనులు వేగవంతం చేయండి : కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 26 ప్రభాతవార్త : ప్రజాభివృద్ధి అవసరాల కోసం నిర్మిస్తున్న పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరిత పేర్కొన్నారు. శనివారం తిరుపతి భవాని నగర్ ప్రాంతంలో జరుగుతున్న కాలువ నిర్మాణ పనులను, అదే విధంగా జబ్బార్ లే అవుట్ ప్రాంతంలో విస్తరిస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను నగర పాలక సంస్థ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్ద కాలువను మరమ్మత్తులు చేయించి, కాలువను చక్కగా నిర్మించిన అనంతరం ఆ కాలువపై రహదారి నిర్మించేలా పనులు చేపట్టినట్లు వివరించారు. 440 మీటర్ల పొడవుతో వెళ్తున్న ఈ కాలువపై రహదారి రావడంతో అనేక ప్రాంతాల వారు రాకపోకలు సాగించుటకు ఎంతో సైకర్యవంతంగా ఉంటుందన్నారు. సెలవు దినాల్లో కూడా కార్మికులను నియమించి సెప్టెంబర్ చివరికల్లా పనులు పూర్తి చేసేలా చూడాలని, కాంట్రాక్టుదారులకు పనులు పూర్తి చేసేంతవరకు నిరంతరం పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ సూచించారు. అలాగే తిలక్ రోడ్డు నుండి జబ్బార్ లే అవుట్ వైపుగా 150 మీటర్ల పొడవుతో 40 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. అభివృద్ధి పనులను పరిశీలించిన వారిలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈలు దేవిక, గోమతి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

## గజవాహనంపై ఊరేగిన వీరభద్రుడు



నారాయణవనం, ఆగస్టు 26 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని నారాయణవనం ప ంచాయతీ సముదాయం వీధిలో వెలసిన టిటిడి అనుబంధ ఆలయం భద్రకాళీ సమేత కల్యాణ వీరభద్రస్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఏడవరోజు శనివారం రాత్రి గజవాహనంపై స్వామి, అమ్మవారు ఊరేగారు. రాత్రి 7గంటలకు స్వామి, అమ్మవారిని గజవాహనంపై అధిరోహించి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. అంతకుముందు ఉదయం ఆలయంలో స్నపన తిరుమం జనం, శుద్ధి, నిత్య కైంకర్యపూజా కార్యక్రమాలను నిర్వహించిన తర్వాత అభిషేకం, స్వామి, అమ్మవారిని పుష్పాలతో సుమనోహరంగా అలంకరించారు. ఊరేగింపులో భక్తులు అడుగడుగునా టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ పార్థసారధి, సూపరిటెండెంట్ ఏకాంబరం, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్పెక్టర్ భరత్, షరాబు శ్రీనివాసులు, అర్చకులు అయ్యప్ప, భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త రథంపై ఊరేగెను శ్రీకృష్ణుడు



ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్), ఆగస్టు 26 ప్రభాతవార్త : మండలంలోని పాపానాయుడుపేటలో జరుగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శనివారం కొత్తగా తయారు చేసిన రథంలో శ్రీకృష్ణుడు, ధర్మరాజుల స్వామిని ఊరేగించారు. ఇక్కడ ప్రతి ఏడాది ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించటం ఆనవాయితి. శ్రీకాళహస్తిలో బ్రహ్మోత్స వాలు నిర్వహించిన తరువాత పాపానాయుడుపేటలో నిర్వహించటం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నూతనంగా రూ.20లక్షలతో రథాన్ని తయారు చేసారు. ఈ రథాన్ని చక్కగా పూలతో ముస్తాబు చేసారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు రాగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్స వాల్లో భాగంగా కోలాటాలు, ప్రత్యేక సంప్రదాయ కళాకారులు, శక్తివేషాలు ముందు ఉండగా ఉత్స వం కన్నుల పండువగా సాగింది.

**పవిత్రమ్మ పూజలు:**

పాపానాయుడుపేటలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాలు సందర్భంగా శనివారం నియోజకవర్గ వైకాపా నాయకురాలు బియ్యపు పవిత్రమ్మ దర్శనం చేసుకొని పూజలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు చేనేత కార్మిక సంఘ సభ్యులు ఎంసి బాబు, మాధవయ్య, మాజీ ఛైర్మెన్ అర్జున్ బాబు, దొరకృష్ణ, వడివేలు, నాగమురగప్ప, త్యాగరాజు, ఎంపిటిసి మునిరాజ, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

